



సంస్కృత గ్రంథాలు పరిశీలిస్తున్న గవర్నర్

'జాబిల్లి' కోసం..!



ప్రజాశక్తి-సూళ్లూరుపేట, యంత్రాంగం

'ఎన్నాళ్లో వేచిన హృదయం.. ఈనాడే ఎదురవుతుంది.. ఎన్నినాళ్లు దాగిన హృదయం ఎగిసి ఎగిసి పడుతోంది..' పాట్‌లో అందరి పరిస్థితి ఉద్వేగమే.. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. జాబిలిపై అడుగు పెట్టాలన్న భారత చిరకాల స్వప్నం శుక్రవారం కార్యరూపం దాల్చింది. చంద్రయాన్ 3 విజయవంతం కావాలని, చంద్రుని వెనుకభాగంలో అడుగుపెట్టి లోతుగా అధ్యయనం చేయడమే గాకుండా, దాగి ఉన్న అనేక రహస్యాలను వెలికి తీసేందుకు చంద్రయాన్ 3ను శుక్రవారం ప్రయోగించారు. ఇప్పటివరకూ చంద్రుని వెనుక భాగంలో అడుగు పెట్టని ప్రపంచం ప్రస్తుత షార్‌వైపే చూస్తోంది.

శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3,ఎం 4 ఉపగ్రహ వాహక నౌక ద్వారా చంద్రయాన్-3 ప్రయోగం సరిగ్గా మధ్యాహ్నం 2.35 నిముషాలకు ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగానికి 25.30 గంటలు కౌంట్‌డౌన్ ప్రక్రియ జరిగింది. గురువారం మధ్యాహ్నం 1.05కు కౌంట్ డౌన్ ప్రారంభమయ్యింది. ఇప్పటిదాకా ప్రపంచంలోని ఏ దేశమూ వెళ్లని చంద్రుడి రెండో వైపుకు ల్యాండర్, రోవర్‌లను నింగిలోకి పంపారు. దాంతో అన్ని దేశాల చూపూ భారత్‌వైపే ఉంది. అందుకే ఈసారి గురి తప్పొద్దనే పట్టుదలతో ఇస్రో సకల జాగ్రత్తలు తీసుకుంది. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ బుధవారం నుంచి షార్‌లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలతో సమీక్షించారు. చంద్రున్ని లోతుగా అధ్యయనం చేసి, అక్కడ దాగున్న అనేకానేక రహస్యాలను వెలికి తీయడమే చంద్రయాన్-3 ప్రయోగం ప్రధాన లక్ష్యం. ఇప్పటి దాకా ఎన్నో దేశాలు చంద్రునికి ముందు వైపు అంటే ఉత్తర ధ్రువంపై పరిశోధనలు చేశాయి. భారత్ మాత్రం చంద్రయాన్-1 నుంచి తాజా చంద్రయాన్-3 వరకూ చంద్రుని వెనుక వైపు, అంటే దక్షిణ ధ్రువాన్ని పరిశోధించేందుకే ప్రయత్నిస్తూ వస్తోంది. అందులో భాగంగా చంద్రయాన్-3 ల్యాండర్‌ను సూర్యరశ్మి పడని చంద్రుని దక్షిణ ధ్రువపు చీకటి ప్రాంతంలో దించనున్నారు.

చంద్రయాన్-3 బరువు 3,920 కిలోలు. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్ 2,145 కిలోలు, ల్యాండర్ 1,749 కిలోలు, రోవర్ 26 కిలోలుంటాయి. చంద్రయాన్-2 వైఫల్యంతో చంద్రుడిపై ఇస్రో పరిశోధనలు ఆగిపోయాయి. చంద్రయాన్-2లో 14 పేలోడ్స్ పంపగా చంద్రయాన్-3లో 5 ఇస్రో పేలోడ్స్ మాత్రమే పంపారు. చంద్రయాన్-3 ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్లతో అత్యాధునిక సాంకేతిక పరికరాలను అమర్చి పంపారు. ఇందుకోసం ఇస్రో శాస్త్రవేత్తలు 2 నెలలుగా అహర్నిశలు శ్రమించారు.

చంద్రయాన్ 2 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా గూడూరు పట్టణంలోని సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 'ఆల్ ద బెస్ట్ ఇస్రో' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గూడూరు టవర్‌క్లాక్ వద్ద ప్రయోగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, జమీర్, మనోజ్, దయాకర్, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. శ్రీసిటి ఎండి రవి సన్నారెడ్డి ఇస్రోకు అభినందనలు తెలియజేశారు. తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రత్యక్షంగా చంద్రయాన్ ప్రయోగాన్ని వీక్షించారు. తొలిదశ విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. వారికి ఎంపి శుభాకాంక్షలు తెలిపారు.

సంస్కృతం లేనిదే సంస్కృతి లేదు

రాష్ట్ర గవర్నర్ మహమ్మద్ నజీర్

ప్రజాశక్తి - క్యాంపస్

సంస్కృతం ప్రపంచంలోని పురాతన భాషలలో ఒకటని, సంస్కృతం లేనిదే సంస్కతి లేదు అని రాష్ట్ర గవర్నర్ మహమ్మద్ నజీర్ అన్నారు. జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం, మైసూర్‌లోని సంస్కతి ఫౌండేషన్‌ల సహకారంతో జాతీయ సంస్కత సదస్సును నిర్వహించేందుకు ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని వేదికగా ఎంచుకున్నందుకు సాంస్కతిక మంత్రిత్వ శాఖ, సాహిత్య అకాడమీకి అభినందనలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం చేరుకున్న రాష్ట్ర గవర్నర్‌కు పూర్ణకుంభ స్వాగతం లభించింది. చెలికాని అన్నారావు భవన్ లో ఏర్పాటు చేసిన విజ్ఞాన, పుస్తక, వస్తు ప్రదర్శిని, పాండు లిపి, తాళపత్ర గ్రంధాలు ప్రదర్శనలు తిలకించి, జాతీయ సంస్కత సదస్సు ముగింపు సందర్భగా రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ సంస్కత సమ్మేళనం నిర్వహించి సంస్కత సాహిత్యం, భాష పునాది అనే వాస్తవ అంశంపై ప్రజలలో అవగాహన పెంచడం అనే దష్టితో నిర్వహించబడడం సంతోషంగా ఉందని అన్నారు. రాజ్యాంగంలో భారతదేశం యొక్క 22 అధికారిక భాషలలో ఒకటిగా గర్వంగా పేర్కొనబడిన హిందీ, కన్నడ, మలయాళం వంటి ఇతర భారతీయ భాషలపై సంస్కతం ప్రధాన ప్రభావాన్ని చూపిందని, నేటికీ కర్ణాటక (నా స్వరాష్ట్రం) మధ్యప్రదేశ్‌లోని ఐదు గ్రామాలకు సంస్కతం ప్రథమ భాషగా వుందన్నారు. చైనా, థాయ్‌లాండ్, శ్రీలంక, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్‌లో మాట్లాడే భాషలు సంస్కతం ద్వారా విపరీతంగా ప్రభావితమయ్యాయి అన్నారు. భారతదేశం 5000 భాషల భాండాగారాన్ని కలిగి ఉన్నప్పటికీ, సంస్కతం మాత్రమే పవిత్రమైన భాషగా పరిగణించబడుతుందన్నారు. తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం అనే సంస్కతంలో రెండు ప్రసిద్ధ ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. యూనివర్సిటీ లైబ్రరీలో సుమారు 1,22,946 పుస్తకాలు సంస్కతం, తెలుగు, కన్నడ, తమిళం, దేవనాగరి, గ్రంథం, తెలుగు, కన్నడ, తీగలరి మొదలైన వివిధ లిపిలలో 6000 కంటే ఎక్కువ మాన్యుస్క్రిప్ట్‌లు వున్నాయి,

మహాత్మా గాంధీ ఒకసారి సంస్కతం ప్రాముఖ్యత గురించి చెబుతూ సంస్కతం అధ్యయనం లేకుండా భారతీయుడు నేర్చుకోలేడని అన్నారు. సుప్రసిద్ధ జర్మన్ ఫిలోలజిస్ట్, ఓరియంటలిస్ట్ అయిన మాక్స్ ముల్లర్ ఋగ్వేదాన్ని మొదటిసారిగా అనువదించి 1874- 1884 మధ్య 49 సంపుటాలలో తన 'ది సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది ఈస్ట్' లో వివరించారన్నారు. చాలా మంది పాశ్చాత్య శాస్త్రవేత్తలు, పండితులు సంస్కత సాహిత్యం నుండి పొందిన జ్ఞానం నుండి ప్రయోజనం పొందారని అన్నారు. అనంతరం గవర్నర్‌కు శ్రీవారి చిత్రపటాన్ని అందించి సన్మానించారు. వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి, మాజీ వీసీ హరేకృష్ణ శతపతి, మహిళా యూనివర్సిటీ వీసీ భారతి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్‌పిలు కులశేఖర్, విమలకుమారి పాల్గొన్నారు.

గవర్నర్ కు ఘన స్వాగతం

ప్రజాశక్తి -రేణిగుంట తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కృత యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కత సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమీషనర్ హరిత, కేంద్ర సాంస్కతిక శాఖ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు, లైజన్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్, పాల్గొన్నారు. పద్మావతి అతిథిగృహానికి చేరుకున్న గవర్నర్‌కు టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఆర్డీవో కనక నరసారెడ్డి ఘనంగాస్వాగతం పలికారు.



ఎంబిఎ ఫలితాలలో విజయం బిజినెస్ స్కూల్ ముందంజ







ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: స్థానిక విజయం బిజినెస్ స్కూల్, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మార్చి 2023లో నిర్వహించిన ఎంబిఎ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలలో 97% ఉత్తీర్ణత సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత డా. తేజోమూర్తి శుక్రవారం తెలిపారు. 117 మంది ద్యార్థుల లో 113 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులు అవ్వగా వారిలో 92 డిస్టింక్షన్, మిగిలిన వారందరూ ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారు అని తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ మా విద్యార్థులు ఇటు అకాడమిక్ పరంగా, మేనేజ్‌మెంట్ ఈవెంట్స్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయం విద్యాసంస్థల పేరు నిలబెడుతున్నారు అని తెలియచేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిలో ఎం వాణి (7.85), ఎస్ శక్తి ప్రియ (7.71), ఎం.ఏ. అయేషా సిద్ధికా (7.66), రాయపాటి సాయి నిఖిత (7.65), డి.బి.నవీన్ (7.60) ఉత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. మురళి కష్ణ, ఎంబిఎ విభాగ అధిపతి డా. శేషగిరిరావు, శ్రీమతి కవిత, డా. జయంత్ అభినందించారు.

రీ సర్వే తప్పులు లేకుండా చేయాలి: జేసీ



రీ సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వంద సంవత్సరాల క్రితం సర్వే కార్యక్రమం నిర్వహించారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అత్యాధునిక పద్ధతుల ద్వారా రీ సర్వే చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పించేందుకు నిర్ణయించడం జరిగిందని, ఈ మేరకు క్షేత్రస్థాయిలో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ చిత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో క్షేత్రస్థాయిలో రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తున్న గ్రామ సర్వేయర్లు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ట్రూతింగ్ చాలా ముఖ్యమైనదని ఈ కార్యక్రమంలో ఎటువంటి తప్పులు దొరలకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. క్షేత్రస్థాయిలో రీసర్వే సమయంలో సంబంధిత భూ యజమానులు కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కారం చేస్తే తిరిగి సమస్యలు వచ్చే అవకాశం చాలా వరకు ఉండదని క్షేత్రస్థాయి సిబ్బంది ఎటువంటి తప్పిదాలు చేయకుండా చూడాలని విలేజ్ సర్వేయర్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ గౌస్ భాష, తహశీల్దార్ మురళి, డిటిలు కిరణ్, ధనంజయ, చిత్తూరు మండలానికి సంబంధించిన గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు..

బియ్యం ధరల నియంత్రణలో భాగంగా జిల్లాలోని మార్కెట్ యార్డులు, రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లోని సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, మార్కెటింగ్ శాఖ ఏడీ పరమేశ్వరన్, డిఎస్ఒ శంకరన్, డిఎం సివిల్ సప్లై మోహన్ బియ్యం విక్రయించే అసోసియేషన్ వారితో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో 70 నుండి 80 వరకు బియ్యం కౌంటర్లను తెరిపించి ఒక కిలో రూ.44.50 లతో నాణ్యమైన సోనామసూరి బియ్యం అమ్మవలసిందిగా ఆదేశించారు. బియ్యం అమ్మకానికి జిల్లాలో 10 మార్కెట్ యార్డులను, చిత్తూరు రైతు బజార్లలో, ప్రతి మండల కేంద్రములలో కౌంటర్లను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తాం

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయటమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీర్నమల తండాలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అమలు తీరు పై శాఖల వారీగా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీకి మారుపేరు, మోసం చేయడం తెలియని వారు, అవినీతికి దూరంగా, విశ్వాసం కలిగిన వ్యక్తులు గిరిజనులని, అలాంటి గిరిజనులకు ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారందరికీ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అటవీ, ప్రభుత్వ భూములలో గిరిజనులు ఇల్లు నిర్మించుకున్నారు. వ్యవసాయం చేసుకుంటూ వారి అనుభవంలో ఉన్న ఆ భూమిపై గిరిజనులకు పూర్తి హక్కు ఉంటుందని తెలిపారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గిరిజనులకు పెద్ద ఎత్తున భూ పట్టాలు అందజేశారని, వారి తండ్రిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా అర్హులైన గిరిజనులకు భూ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రజలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివద్ధి చెందడానికి ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్య ఒక్కటే వారికి ఆస్తి అని, గిరిజన పిల్లలందరూ బాగా చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, విద్య దీవెనతో పాటు జగనన్న విద్య కిట్, జగనన్న గోరుముద్ద పథకాలను



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్

అమలు చేయడం జరుగుతుందని, గిరిజన పిల్లలందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను వారికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమాయకులైన గిరిజనులకు అన్యాయం జరిగితే కమీషన్ చూస్తూ ఉండదని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన గ్రామాలలో 20 మంది పిల్లలు ఉంటే మినీ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, అవసరమైన గిరిజన గ్రామాలలో శ్మశాన వాటికకు భూములు కేటాయించాలని, సిసి రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైద్య అధికారులు తరచుగా గ్రామాల్లో పర్యటించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువ మందికి పని దినాలు కల్పించాలని, గిరిజన రైతుల పంటలకు బీమా డబ్బులు రాలేదని, వ్యవసాయ అధికారులు అందుబాటులో లేరని, అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని రైతులు కోరగా వీటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు గిరిజన గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గిరిజనుల సమస్యలకు సంబంధించి ఇచ్చిన అర్జీలను స్వీకరించి వీటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కుప్పం ఆర్డీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శివయ్య, వైసిపి కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రా రెడ్డి, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పిటిసి నితిన్, సర్పంచులు మోహన్ నాయక్, భాస్కర్ నాయక్, చిన్న రాజు నాయక్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు భాగస్వాములు అవ్వాలి



ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎస్.సి, ఎస్.టిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపి మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి, ఎస్.టి ల సమస్యల విషయంలో కలెక్టర్, ఎస్.పి లు కచ్చితంగా వ్యవహరించి పరిష్కారం చూపుతున్నారని, ఇది చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి, పరిష్కారంలో భాగంగా వెంటనే వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జిల్లా కలెక్టర్‌ని ఎంపి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి ఏవైనా సమస్యలు తన దష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి భూమి తగాదాలు, శ్మశానవాటిక, కులం పేరుతో దూషించడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కషి చేయాలని, అలా చేస్తే ప్రజలకు అధికారుల పై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో కమిటీ, అధికారులు భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కుటుంబాలకు చెందిన 3 వేల మందికి అసైన్మెంట్ కమిటీ ఆమోదంతో త్వరలో పట్టాలు మంజూరు చేయనున్నట్లు, ఇందులో ఎస్.సి, ఎస్.టిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో చిత్తూరు ఎస్పి రిషాంత్ రెడ్డి, డిఆర్ఒ ఎన్ రాజశేఖర్, జడ్పి వైస్ ఛైర్మన్ రమ్య, ఎఎస్‌పి శ్రీలక్ష్మి, జడ్పి సిఇఒ ప్రభాకర్ రెడ్డి, సిపిఒ ఉమాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి నరసింహులు, చిత్తూరు, నగరి ఆర్డిఒలు రేణుక, సుజన, చిత్తూరు నగరపాలక సంస్థ అరుణ, ఇతర సంబంధిత అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగస్వాములు కండి: కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేపల మార్కెట్ వద్ద ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సహకారంతో చేపల మార్కెట్లో అపరిశుభ్రంగా ఉన్న గోడలను శుభ్రం చేసి పెయింట్ వేయించారు. అపరిశుభ్రంగా, మురికితో నిండిన గోడలను శుభ్రం చేయించి, తెలుపు రంగు పెయింట్ వేశారు. దీంతో చేపల మార్కెట్ పరిసరాలు సరికొత్త రూపు సంతరించుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మార్కెట్లో వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేసి కార్మికులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి వారి చేత ఓటింగ్ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ అంశాలపై జానపద కళాజాత ప్రదర్శన ఆకట్టుకుంది. క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఓసీఏల్ చిత్తూరు టర్మినల్ మేనేజర్ మురుగన్, కార్పొరేటర్లు అశోక్, ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకనాథం, నరసింహా, వార్డు కార్యదర్శులు, స్థానికులు అల్తాఫ్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో నగర కమిషనర్ అరుణ

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు 24, మినీ కార్యకర్తల పోస్టులు 17, హెల్పర్ పోస్టులు 40 మొత్తం 81 పోస్టుల భర్తీకి కలెక్టర్ ఆదేశాల మేరకు భర్తీ చేయనున్నట్లు ఐసిడిఎస్ పిడి నాగశైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోస్టర్ పద్ధతిలో పోస్టుల భర్తీ చేయడం జరుగుతుందని వివాహితురాలై, స్థానికురాలై ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 17 తేది నుండి 22వ తేది సాయంత్రం ఐదు గంటల లోపు సంబంధిత సీడీపీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు స్థానిక సీడీపీవో కార్యాలయాలను సంప్రదించాలని పేర్కొన్నారు.

పోస్టుల ఖాళీలు ఇలా... బంగారుపాళ్యం 5, ఐరాల 10, చిత్తూరు రూరల్ 13, జీడినెల్లూరు 8, పలమనేరు 4, కార్వేటి నగరం 9, కుప్పం 2, బైరెడ్డిపల్లి 5, శాంతిపురం 6, నగరి 7, పులిచర్ల 5, పుంగనూరు 7, మొత్తం 81.

వీఆర్‌ఏ గోవిందప్ప ఆత్మహత్య




ప్రజాశక్తి-గుడిపల్లి: మండల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న గోవిందప్ప (68) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాలు.. ఎన్ కొత్తూరు గ్రామపంచాయతీ వీఆర్‌ఏ గా గోవిందప్ప 30 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారు. అతనికి పిల్లలు లేరు. అతను ఇటీవల మద్యానికి బాని సై, మతి స్థిమితం లేకుండా ఉండ టంతో గురువారం రాత్రి మండల రెవె న్యూ కార్యాలయంలో ఫ్యానుకు ఉరివేసు కొని మతి చెందినట్లు రెవెన్యూ కార్యా లయ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తలుపులను పగలగొట్టి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పివికెఎన్ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జీవనజ్యోతి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని చిత్తూరు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ డాక్టర్ పి. జీవన జ్యోతి కోరారు. నూతన ప్రిన్సిపల్‌గా శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాక్ ప్రమాణాలకు అనుగుణంగా విద్యా బోధన జరగాలన్నారు. ప్రభుత్వానికి నివేదికలు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా పంపాలన్నారు. స్వయం ఉపాధి కోర్సులను ప్రోత్సహించాలని కోరారు. కళాశాల అభివృద్ధిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాశాలలోకి ప్రవేశించగానే ఎన్‌సిసి క్యాడెట్ల గౌరవ వందనం సమర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎంఎస్సీ., బీఈడీ., ఎం.ఫిల్., పిహెచ్డి చేసిన డా. పి. జీవన జ్యోతి 1973 జులై 16న జన్మించారు. బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత అయిన జీవన జ్యోతి నేషనల్ హాకీ ప్లేయర్ కూడా. ప్రాథమిక విద్యను తిరుపతి కేంద్రీయ విద్యాలయంలో, డిగ్రీ విద్య శ్రీ పద్మావతి మహిళా కళాశాలలో అభ్యసించారు. పిహెచ్డి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో చేశారు. 1996 నవంబరు ఏడున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంకొండ లో స్కూల్ అసిస్టెంట్ గా అధ్యాపక జీవితాన్ని ఆరంభించారు. 2010 మార్చి 10న పదోన్నతి పై జూనియర్ కెమిస్ట్రీ లెక్చరర్‌గా కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరారు. 2006 ఆగస్టు 16న పదోన్నతి మీద పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ లెక్చరర్‌గా చేరారు. పుత్తూరు, నగిరిలో లెక్చరర్‌గా పనిచేసి, ప్రిన్సిపాల్ గా పదోన్నతి పై మన్యం జిల్లా, సీతం పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటిన్నర సంవత్సరము సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం బదిలీపైన చిత్తూరు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు.

కొత్తపల్లి మిట్ట రోడ్డుకు నిధుల మంజూరు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం నుండి ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి మిట్ట వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి శుక్రవారం ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ చీఫ్ ఇనయతుల్లాకు వినతిపత్రం సమర్పించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ, స్థానిక నాయకులతో కలిసి అమరావతిలో కె నారాయణస్వామి ఆర్ అండ్ బి అధికారులతో పచ్చికాపలం నుండి కొత్తపల్లి మిట్ట రోడ్డు విస్తరణపై చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సుమారు 28 కిలోమీటర్ల మేర ఈరోడ్డు ఇరువైపులా ఇరుకుగా ఉండటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్ అండ్ బి అధికారులకు గుర్తు చేసినట్లు చెప్పారు. ఎంతోకాలంగా ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఈ రోడ్డు మాత్రం విస్తీర్ణానికి నోచుకోలేదని ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం ద్వారా సమర్పించి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే ఈ రోడ్డుకు రూ.50 కోట్లు నిధులు మంజూరు చేసి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు పచ్చికాపలం నుండి కొత్తపల్లి మిట్ట రోడ్డు వరకు తక్షణ మరమ్మత్తుల నిమిత్తం రూ.8 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు త్వరలో మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని అధికారులు చెప్పినట్లు తెలిపారు. రోడ్డు పూర్తిస్థాయిలో మరమత్తులకు గురి కావడంతో రెన్యువల్ కింద బాగు చేయడానికి రూ. 8 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేసుకొస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీరింగ్ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ రోడ్డును బాగు చేస్తే నియోజకవర్గంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారని ఉపముఖ్యమంత్రి అధికారుల దష్టికి తీసుకెళ్లినట్లు వెంటనే రోడ్డుకు మహర్దశ వస్తుందని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి వెంట నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, పాలసముద్రం, పెనుమూరు, మండలాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన తాండాలో విద్యుదీకరణ చర్యలు



ప్రజాశక్తి-పుంగనూరు: గిరిజన తండాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరిస్తున్నట్లు వైస్ ఎంపీపీ సరోజమ్మ చెప్పారు. శుక్రవారం మండలంలోని గిరిజన చిన్న తండాలో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన తండాలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. అందులో భాగంగా గిరిజన తండాలలో విద్యుత్ సమస్యలున్న చోట వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మా గ్రామాల్లో ఎన్నో విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ప్రభుత్వానికి, విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమం లోఎంపీపీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ దేవమ్మ, ఉప సర్పంచ్ రాజు నాయక్, గిరిజన సంఘ నేతలు భాను, ప్రభాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బోరు ఏర్పాటుకు భూమి పూజ



ప్రజాశక్తి-పుంగనూరు: స్థానిక ఆర్టీసీ డిపోలో నెలకొన్న నీటి ఎద్దడి పరిష్కారంలో భాగంగా బోరును నూతనంగా వేస్తున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ అయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ఎద్దడిని పరిష్కరించడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో డిపోకు బోర్లు మంజూరు చేయడంతో డిపోలో నూతన బోరు వేయడానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. డిపోలో ఎలాంటి సమస్యలున్నా వాటిని వెంటనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటున్నట్లు తెలిపారు. నూతన బోరు, మోటారు పరికరాలు మంజూరు చేసినట్లు చెప్పారు. పుంగనూరు ఆర్టీసీ డిపో అభివద్ధి మండలి ఛైర్మన్ జయరామిరెడ్డి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక జానపద కళల ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, మాజీ ఏఎంసీ ఛైర్మన్ నాగరాజు రెడ్డి, వైసీపీ యూత్ నాయకులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి వితరణ



ప్రజాశక్తి-సోమల: సదుం మండలం చింతపర్తి వారి పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమగు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, స్కెచ్ పెన్నులు మొదలగు వస్తువులను ఎబిసి వాలంటీర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యుఎస్ఎలో ఉన్న సుమలత శుక్రవారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమగు విద్యాసామాగ్రిని వితరణ చేసిన సుమలతను కొనియాడారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, కష్ణమూర్తి, కిషోర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రాథమిక పాఠశాల తనిఖీ



ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో నాగరాజు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉండటంతో సంతప్తి వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని కాలేపల్లి హైస్కూల్‌ను జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా ఆయనకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పూల బొకేలతో ఘనంగా స్వాగతించారు. పంచాయతీరాజ్ డిఇ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై నిందలు వేయడం సిగ్గుచేటు



ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌పై నిందలు వేయడం సిగ్గుచేటని గంగాధర నెల్లూరు జనసేన ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్ శుక్రవారం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను వెట్టిచాకిరికి ఉపయోగిస్తూ, రూ.5 వేలకు గహహింస పెడుతున్నారని దానిని గ్రహించే పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పరిస్థితులపై మాట్లాడారని, అంతమాత్రాన దానిని వక్రీకరించి వైసీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు వాలంటీర్లను ఉసిగొలపడం దారుణమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిరంజీవి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలన అంతం చేయడానికి ప్రజలు సిద్ధం



ప్రజాశక్తి-పుంగనూరు: రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆర్‌సివైటి సభ్యులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎల్ఐసి కాలనీలోని రామచంద్ర యాదవ్‌కు చెందిన సునంద నిలయంలో ప్రజా సింహగర్జన వాల్ పోస్టర్లను ఆర్‌సివైటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయ మార్పుకు శ్రీకారం, దోపిడీ, దౌర్జన్యం, నియంత పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పుంగనూరు నియోజకవర్గ ప్రజలకు అపోహలు, అనుమానాలు ఏ మాత్రం అవసరం లేదని, జరిగే ఎన్నికల్లో పుంగనూరు అసెంబ్లీకి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బోడె రామచంద్ర యాదవ్ మధ్య మాత్రమే ప్రధాన పోటీ ఉంటుందని వారు చెప్పారు. మూడో వ్యక్తి ఉండరు. పొరపాటున ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు సీఎం చేస్తే రాష్ట్రంలో ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారులు, యువత ఉండాల్సిన అవసరం లేదన్నారు. దేవుడు కూడా రాష్ట్రాన్ని కాపాడలేరని, భావితరాల భవిష్యత్తుకు ఈనెల 23వ తేదీ విజయవాడలో ప్రజా సింహగర్జన బహిరంగ సభలో నూతన పార్టీ ఆవిర్భవిస్తుందని వారు చెప్పారు. పార్టీ జెండా, అజెండాను నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధికి, దోపిడీ, నియంత పాలన అంతం చేయడానికి తాము ప్రజలకు అండగా ఉంటామన్నారు. పుంగనూరు నుంచే రాష్ట్రంలో రాజకీయ మార్పు వస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పలమనేరు, చిత్తూరు, కుప్పం నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఆర్‌సివైటి నాయకులు విశ్వనాథ రెడ్డి, నగేష్, నరసింహారెడ్డి, సాంబమూర్తి, రమేష్, హరి యాదవ్, సురేంద్ర యాదవ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి



ప్రజాశక్తి-పలమనేరు: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోరుకు అందరూ సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్‌బిసి కుట్టీ సూచించారు. పలమనేరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం పలమనేరు టౌన్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులకు ఓటర్ లిస్ట్‌పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సమయం ఆసన్నమవుతున్నందున బూత్ కమిటీ సభ్యులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. నిత్యం ఓటర్ లిస్ట్ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని, పనిచేయని వారి విషయంలో మొహమాటలకు పోయేది ఉండదని వెంటనే వారిని తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పనిచేయకపోతే స్వచ్ఛందంగా వైదొలిగి పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. ఓటర్ లిస్ట్ పై బూత్ సభ్యులకు అనుమానాలు ఉంటే నివత్తి చేసుకొని ఐక్యతతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఇక ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన కొత్త ఆదేశాల మేరకు జరిగే కార్యక్రమానికి బూత్ కమిటీ సభ్యులు తప్పక హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, చాంద్ భాష, గిరిబాబు, ఖాజాపీర్, నాగరాజు, మదన్, శ్రీధర్, సోమశేఖర్, కోటి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన




ప్రజాశక్తి-గంగవరం: స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిణి హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు డివిజన్ ఎడిపి శివ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చిరుధాన్యాలపై మొగ్గుచూపి చిరుధాన్యాలనే పంట వేస్తే ప్రజలు ఆరోగ్యంతో పాటు వ్యవసాయం సులభతరంగా ఉంటుందన్నారు. అనంతరం కౌలు రైతులకు సాగు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు కేటాయించిన అన్ని రకాల పథకాలు రైతులకు వర్తిస్తాయని దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: చిరుధాన్యాల పంటల సాగుతోనే రైతుల ఆర్థికాభివద్ధి సాధ్యమవుతుందని రైతు విభాగం వ్యవసాయాధికారిణి లక్ష్మీ ప్రసన్న అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద కాల్వ పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ ఏకాంబరం ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన సమావేశం జరిగింది. మండల వ్యవసాయాధికారిణి వందన, ఎంపీటీసీ దుర్వాసులు, ఎంపీఈవో చైతన్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: రాగి పంటపై అవగాహన కల్పించాలని జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులు హబీబ్ భాష అన్నారు. శుక్రవారం మండలంలోని గుంతూరు రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖరీఫ్ 2023వ సీజన్‌కు మండలానికి నిర్దేశించిన 230 హెక్టార్ల విస్తీర్ణంలో రాగి పంటను వేయాలని పంట పండిన తరువాత ధాన్యాన్ని ఒక క్వింటాకు రూ.3,800 చొప్పున ప్రభుత్వమే పౌరసరఫరాల శాఖ ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు. 2023వ సంవత్సరానికి గానూ భూమిలేని కౌలు రైతులకు రెవెన్యూశాఖ ద్వారా సీసీఆర్సీ కౌలు దారు ధవపత్రం అందజేస్తున్నామని తెలియజేశారు. సీసీఆర్సీ కౌలు రైతులు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, బ్యాంకులలో పంటరుణాలు పొందవచ్చని, సీసీఆర్సీ కార్డు కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులు రైతు భరోసా పథకం నుండి అర్హత పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో చిత్తూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యులు, మండల వ్యవసాయాధికారి చిట్టిబాబు, వ్యవసాయ విస్తరణాధికారి సాదరయ్య, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని జీడిమాకనపల్లి పంచాయతీకి చెందిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దయానంద, లక్ష్మీనారాయణలు పాఠశాల నుండి బదిలీ అవుతుండటంతో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం వారిని దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీ అవుతున్న ఉపాధ్యాయులు పాఠశాలకు వారి గుర్తుగా రూ.20 వేల విలువైన కంప్యూటర్లను అందించినట్లు సిఆర్‌పి వెంకటాచలపతి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి రెడ్డప్ప, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలికల చట్టాలపై అవగాహన తప్పనిసరి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: శుక్రవారం యాదమరి మండలం 184 గొల్లపల్లిలో జడ్పి ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమంపై తల్లిదండ్రులకు మాతా స్త్రీ శిశు సంరక్షణ (ఐసిడిఎస్) నేతృత్వంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత, గర్భస్తు భ్రూణహత్యలు, పౌష్టికాహార లోపం అధికమించడం, మహిళా, బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు లావణ్య, వసంతకుమారిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

16న గ్రంథాలయ ఉద్యమ మహాసభ



ప్రజాశక్తి-పలమనేరు: ఈనెల 16వ తేదీ మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కళామందిరంలో గ్రంథాలయ ఉద్యమ మహా సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయవాడలోని బెంజిసర్కిల్ వద్ద ఉన్న సర్వోత్తమ భవన్లో జరిగే కార్యక్రమానికి భాషాభిమానులు, పుస్తక ప్రియులు, సాహితీవేత్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, యల్లంపల్లి నరేంద్ర, శివ శంకర్ రెడ్డి, కౌశిక్, చరణ్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ అధినేతపై ఫిర్యాదు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మండల సచివాలయ వాలంటీర్లు శుక్రవారం సీఐ నాగరాజ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. పంచాయతీలు ఉండగా సచివాలయం ఎందుకని ప్రశ్నించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి నుండి పోలీస్ స్టేషన్ వరకు పవన్ కళ్యాణ్ వెంటనే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలనే నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని 49 కొత్తపేట గ్రామ సచివాలయంలో శుక్రవారం స్థానిక సర్పంచి డివి ఢిల్లీ ఆధ్వర్యంలో వాలంటీర్లు చాముండేశ్వరి, లీలావతికి సేవా రత్న, మిగతా వాలంటీర్లకు సేవ మిత్ర అవార్డు ప్రదానంతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ యేసు రత్నం, పంచాయతీ కార్యదర్శి కోదండ రామిరెడ్డి, నాయకులు మేఘనాదం, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-సోమల: జగనన్న సురక్ష గ్రామసభ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇరికిపెంట సచివాలయం వద్ద సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి శాంభవి, ఏఎన్ఎం మదనిక ఆధ్వర్యంలో జగనన్న సురక్ష గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శ్రీలక్ష్మి, గుణవతి, నాగరత్న పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి మండల విద్యార్థుల ఎంపిక



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెరపల్లి, డీఎం పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిసౌమ్య, జశ్వంత్, మోహిత్‌లు ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు హేమారెడ్డి, కేశవులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం డీసీఈబీ కార్యదర్శి హేమారెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీకి ఎంపికైన వారిని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలోని 6మంది



2023 పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక అయినట్టు ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. జయప్రకాష్ యాదవ్, హరీష్, రితిక్ సాయి, రంజిత్ కుమార్, నీరజ్, గౌతమ్ ఈ ఆరుగురు విద్యార్థులు ఆర్ కె వ్యాలి ట్రిపుల్ ఐటీకి ఎంపిక అయినట్టు తెలిపారు. తమ పాఠశాలకే చెందిన 6 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం హర్షం వ్యక్తం చేశారు.

చంద్రయాన్-3 ప్రయోగం వీక్షణ



ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠశాలల్లోని టీవీలలో చంద్రయాన్-3 అంతరిక్ష రాకెట్ ప్రయోగాన్ని శుక్రవారం వీక్షించారు. ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోను, సోమల, కందూరు ఉన్నత పాఠశాలల్లో, సోమల ప్రాథమిక పాఠశాలలోనూ విద్యార్థులు నింగిలోకి చంద్రయాన్ 3 రాకెట్ దూసుకుపోయే ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. విద్యార్థులు అంతరిక్ష ప్రయోగాన్ని వీక్షిస్తుండగా ఉపాధ్యాయులు అందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేస్తూ వచ్చారు.

సంక్షేమ ఫలాలు అందించడానికే 'జగనన్న సురక్ష'



కార్వేటినగరం

ప్రజాశక్తి-కార్వేటినగరం: పేదలకు సంక్షేమ ఫలాలు అందించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించినట్లు ఎంపీడీవో మోహన్ మురళి అన్నారు. శుక్రవారం సర్పంచ్ ధనంజయ వర్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల సమస్యలపై 11 రకాల ధ్రువపత్రాలు అందిస్తారని తెలిపారు. వాలంటీర్లు ప్రతి ఇంటినీ సర్వే చేసి అర్హులై ఉండి లబ్ధి పొందని వారిని గుర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో డిటి లక్ష్మీపతి, జెసిఎస్ మండల కన్వీనర్ పి. పురందర్, ఎవో హేమలత, ఇవో మణి, ఎంపిటిసి వెంకటేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

పెనుమూరు: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అమలవుతోందని ఎంపిపి మహాసముద్రం హేమలత రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని సాతంబాకం, చింత పెంట గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంటేశ్వర రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి కోదండన్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శి సస్పెన్షన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) యూజర్ ఛార్జ్ వసూళ్లలో అక్రమాలకు పాల్పడిన 32వ వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శి జి.మోహన్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ నగర కమిషనర్ డా. జె అరుణ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే విషయంపై సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ కె.చిన్నయ్య, ఎంహెచ్వో డా. లోకేష్ లకు సోకాస్ నోటీసులు జారీ చేశారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో గృహాలు, వ్యాపార సముదాయాలు, దుకాణాల నుండి యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారు. 32వ వార్డు పరిధిలో యూజర్ చార్జీల వసూళ్లలో అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో ప్రత్యేక అధికారుల బందాల ద్వారా వార్డులోని అన్ని క్లస్టర్లలో తనిఖీలు చేపట్టారు. అధికారుల బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా వసూలు చేసిన యూజర్ చార్జీల్లో రూ.1.92లక్షలు నగరపాలక ట్రెజరీలో జమ చేయలేదని గుర్తించారు. దీనిపై 32వ వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శి జి.మోహన్ కుమార్ ను సస్పెండ్ చేశారు. సరైన పర్యవేక్షణ చేయదనే కారణంతో సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ కె.చిన్నయ్య, ఎంహెచ్వో డా. లోకేష్ లకు సోకాస్ నోటీసులు జారీ చేశారు.

నూతన మహిళా సంఘం ఏర్పాటు



ప్రజాశక్తి-పలమనేరు: జాతీయ మానవ హక్కులు, నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నూతన మహిళా సంఘం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డివి మునిరత్నం, పార్థసారథి తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుబ్బమ్మ అధ్యక్షతన మహిళా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షురాలుగా రత్నమ్మ. అధ్యక్షురాలుగా సుబ్బమ్మ, కార్యదర్శి మునెమ్మ, కోశాధికారి సరస్వతి, ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణ, సహాయ కార్యదర్శి, శ్యామల, కమిటీ సభ్యులుగా భూలక్ష్మి శారద, హేమలత, భూదేవిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కులు సంస్థ ద్వారా ఎంపికైన మేము ఎటువంటి పారితోషకాలకు ఆశించకుండా నిస్వార్థతతో సమాజ సేవతో పాటు, మహిళా సమస్యలపై పోరాటం చేసి ప్రజల హృదయాల్లో మంచి నమ్మకాన్ని పెట్టుకుంటామని, కులాలు, మతాలు, రాజకీయాలకు కచ్చితంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. శారద, సులోచన, భాగ్యలక్ష్మి, అమ్ములు, రెడ్డమ్మ, మంగ మ్మ, కష్ణమ్మ, రామస్వామి, పాండురంగాచారి, బాలచంద్ర పాల్గొన్నారు.

ప్రతి పనిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



ప్రజాశక్తి-యాదమరి: వైద్య ఆరోగ్యశాఖలో గర్భిణులకు, చిన్నారులకు వేస్తున్న వ్యాధి నిరోధక టీకాలను నమోదు చేసేందుకై ప్రభుత్వం కొత్తగా యువిఎన్ యాప్‌ను రూపొందించిందని వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ అన్నారు. ఈ యాప్‌పై శుక్రవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సిబ్బందికి శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీరు చేసే ప్రతి ఒక్క పనిని ఆన్లైన్‌లో చూసే విధంగా నూతనంగా యాప్‌లను డిజైన్ చేస్తున్నదన్నారు. వాటి గూర్చి మీరు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. గర్భిణుల నమోదు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు, వారికి అందించే సర్వీసెస్ పై నూతనంగా యువిఎన్ యాప్‌ను రూపకల్పన చేసింది అన్నారు. ఈ యాప్‌లో ఎలా నమోదు చేయాలి అన్న విషయంపై సిబ్బందికి డాక్టర్ శిక్షణ ఇచ్చారు. సిహెచ్ఒ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ యాప్ పై వైద్యాధికారితో పాటు ముగ్గురు సిబ్బందికి జిల్లా స్థాయిలోశిక్షణ ఇవ్వడం జరిగిందని మీకు ఏదైనా సందేహాలు ఉంటే వారిని అడిగి సవివరంగా తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ అనసూయమ్మ, ఎంఎల్‌హెచ్‌పి లు, ఏఎన్ఎంలు ఉన్నారు.